పశువుల అంబులెన్స్ తనిఖీ

నవతెలంగాణ -ఆలేరు రూరల్



మండల కేంద్రంలో 1962 పశువుల అంబులెన్స్‌ను తెలంగాణ ప్రాజెక్టు హెడ్ బాగేష్ మిశ్రా ,జిల్లా కోఆర్డినేటర్ మంద శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లో ఉన్న మందులను ,పరికరాలను పరిశీలించి పని విధానం ఏ విధంగా నడుస్తుందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశువుల అంబులెన్స్ సిబ్బంది డాక్టర్ భాను ప్రసాద్ ,డాక్టర్ శిరీష ,మనోజ్ కుమార్, వంశీ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శుక్రవారం 16 జూన్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.5	25.6
సూర్యాపేట	42.1	32.2
యాదాద్రిభువనగిరి	42.8	31.0



నైరుతి రుతుపవనాల జాడ లేకపోవడంతో అన్నదాతలు పరేషాన్ అవుతున్నారు. ఈసారి ముందుగానే రుతుపవనాలు వచ్చేస్తాయని వాతావరణ శాఖ ప్రకటించినప్పటికీ నల్లగొండ జిల్లాలో మృగశిర కార్తె గడిచినప్పటికి ఓ మోస్తారు భారీ వర్షాల జాడే లేదు. రెండు, మూడు తేలికపాటి తొలకరి జల్లులు కురియగా మిగతా మండలాల్లో చినుకు కూడా రాలిన దాఖలాలు లేవు. ఈ పాటికే తొలకరి వర్షాలు విస్తారంగా కురిసి చెలుకలు, పొలాల దుక్కులు దున్ని వ్యవసాయ పనుల్లో రైతులు బిజి..బిజీగా ఉండాల్సి ఉండగా, వర్షాలు కురియక పోగా ఎండలు మండుతుండడంతో వ్యవసాయ పనులను దూరం పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎండలు భగ్గుమంటుండంతో రైతులు, ప్రజలు వేసవితాపం తాళలేక తల్లడిల్లిపోతున్నారు.

తొలకరి.. జాడేది?

- ముఖం చాటేసిన నైరుతి
- మండుతున్న ఎండలు...
- ఎండల్లో ముందుకు సాగని దుక్కులు
- నైరుతి రుతుపవనాల కోసం అన్నదాత ఎదురుచూపు

నవతెలంగాణ-నల్లగొండ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండలు భగ్గుమంటున్నాయి. ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. జూన్ మూడో వారంలోకి ప్రవేశించిన ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. ఉదయం 9 గంటల నుంచే వేడిగాలులు వీస్తున్నాయి. అన్నదాతలతో పాటు ప్రజలు కూడా ఇండ్లలో నుంచి బయటకు రాని పరిస్థితి ఉంది. వారం రోజులుగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండగా ఈ నెల రెండో వారంలో 41 నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలతో ఎండలు కొడుతున్నాయి. దీంతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. ఇంట్లో ఉన్నప్పటికి ప్రజలకు వడగాల్పులతో శరీరం మండుతుంది.

ముందుకు సాగని వ్యవసాయ పనులు..

ఎండలు మండుతున్న కారణంగా వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. దుక్కులు దున్ని భూములు చదును చేసుకోవడం, గత సీజన్‌లో మిర్చి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటల మొదళ్ల తొలగించక చలకల్లో అలాగే ఉంచారు. అయితే గత రెండ్రోజుల నుంచి మాత్రం చెలకల్లో భూసారం పెంచేందుకు అక్కడక్కడ చెరువు మట్టిని పొలాల్లో తొలుకుంటున్నారే తప్పా ఏ పనులు ముందుకు సాగడం లేదు.

ఉమ్మడి జిల్లాలో 22 లక్షల ఎకరాల్లో సాగు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వానాకాలం సీజన్‌కు సంబంధించి మంత్రులు సింగిరెడ్డి నిరజంన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డిలు నల్లగొండ, యాదాద్రి, భువనగిరి, సూర్యాపేట జిల్లాలో సన్నాహక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రత్యామ్నాయ పంటలతో లాభదాయక సాగు విధానాన్ని ప్రోత్సాహించాలని అధికారులతో పాటు రైతుబంధు సమితి కోఆర్డినేటర్లకు సూచించారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ మూడు జిల్లాలో ప్రణాళికలను సిద్ధం చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వరి, పత్తి, కంది పంటలు సుమారు 22లక్షల ఎకరాల్లో సాగు కానుందని అంచనా. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా 10.75లక్షల ఎకరాల్లో వరి, 10.13లక్షల ఎకరాల్లో పత్తి సాగు కానుంది. మరో లక్ష ఎకరాలకుపైగా పప్పుదినుసుల పంటలు సాగు కానున్నాయి. ఇందులో ప్రధానంగా కంది పంట వేయనున్నారు. ఈసారి వరి సేద్యం విషయానికి వస్తే ఎలాంటి నియంత్రణ లేదు. రైతులు దొడ్డురకం, సన్నరకం విత్తనాల్లో ఏదైనా సాగు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయి.

ఎరువులు, విత్తనాలు సిద్ధం...

వానాకాలం సీజన్‌కు సంబంధించి ఉమ్మడి జిల్లాకు మొత్తం 2.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 1.60 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 70,504 మెట్రిక్ టన్నుల డీఏపీతో పాటు 46,230 మెట్రిక్ టన్నుల ఎంవోపీ ఎరువులు, 23,986 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పీ ఎరువులు అవసరం కానున్నట్టు అంచనా వేసి అందుకు అనుగుణంగా నెలవారీ ప్రణాళిక ప్రకారం అందుబాటులో ఉంచుతున్నారు. పత్తి సాగుకు 27.50లక్షల విత్తనాల ప్యాకెట్లు అవసరం కాగా, వరి సాగు కోసం 2.23లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటాయని అంచనా వేశారు.

వర్షం ఆలస్యమైనా ఇబ్బంది లేదు

సుచరిత (జేడీఏ, నల్లగొండ)



మరో మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఇప్పటికీ వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు వేయడం ఆలస్యమైనా ఇబ్బందేమీ లేదు. విత్తనాలు వేయడానికి ఇంకా సమయం ఉంది. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దు. ఇప్పటికే ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాం.



జాన్మియా మరణం పార్టీకి తీరని లోటు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ- గరిడేపల్లి

గరిడేపల్లి మండలం కట్టవారి గూడెం గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పటాన్ పెద్ద జాన్మియా (90) వడదెబ్బతో మరణించారని, ఆయన మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం జాన్మియా భౌతికకాయాన్ని జూలకంటి రంగారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద పటాన్ జాన్మియా గరిడేపల్లి మండలంలోని కమ్యూనిస్టు పార్టీ మండలానికి పెద్ద సైనికు లాగా ఉండేవాడు ఇలాంటి మంచి వ్యక్తి ఆరోగ్యంతో మృతి చెందిన చాలా బాధాకరమన్నారు. కట్టవారిగూడెం, మంగాపురం ,రానియిగూడెం గ్రామాల్లో మంచి కమ్యూనిస్టు పార్టీ సైనికులు లాగా ఉండేవాడు సీపీఐ(ఎం) పార్టీకి ధైర్యంగా ఉండే మంచి మనిషి రైతుల కోసం వ్యవసాయ కూలీల కోసం అనేక ఉద్యమాలు ఎక్కడికైనా తానున్నానని కమ్యూనిస్టు పార్టీ ధర్నాలవి లాంటివి గరిడేపల్లి వచ్చి ఉద్యమాలు చేసేవారని పేర్కొన్నారు. పార్టీ ప్రజా సంఘాలు ఇస్తరింపులో అగ్రభాగా న నిలిచారని పటాన్ పెద్ద జన్మియా లేని లోటు" తీరనిదన్నారు ,వారికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ , గరిడేపల్లి మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్, పటాన్ మై బలి గ్రామ సర్పంచ్ మీసాల అపర్ణ ,గూడెపు లక్ష్మయ్య, మీసాల మట్టయ్య ,టైలర్ వెంకన్న , తుమ్మ కొమ్మ యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, నాయకులు పటాన్ మై బిల్లి పటాన్ రఫీ సాయి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట పురపాలికకు రాష్ట్ర స్థాయి పురస్కారం

- మహాప్రస్థానం, ఇంటిగ్రేటెడ్ నిర్మాణాలకు అవార్డులు
- నేడు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా 5వేల నగదు,బట్టలతో సత్కారం

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఇలాఖాకు రాష్ట్ర స్థాయిలో మరో పురస్కారం లభించింది. సూర్యాపేట పురపాలక సంఘం పరిధిలో నూతనంగా నిర్మించిన మహాప్రస్థానం, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డ్ ప్రకటించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జరుగుతున్న పట్టణ ప్రగతి సంబరాలకు కొద్దీ గంటల ముందు వెలువడిన ఈ ప్రకటనతో సూర్యాపేటలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పట్టణ ప్రగతి సంబరాల్లో రాష్ట్ర ఐటి, పురపాలక శాఖామంత్రి కలువకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా సూర్యాపేట మున్సిపల్ చైర్మెన్ పెరిమాండ్ల అన్నపూర్ణమ్మ కమిషనర్ రామంజుల్ రెడ్డి ఈ అవార్డ్‌ను అందుకోబోతున్నారు. అంతే కాదు శానిటేషన్ లోనూ సూర్యాపేట పబ్లిక్ హెల్త్‌లో పని చేస్తున్న ఉద్యోగిని నకిరేకంటి సువార్తకు రాష్ట్ర స్థాయిలో సత్కారం చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. శానిటేషన్‌లో శ్రద్ధ చూపించడం తో పాటు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావడం,ఆమె ట్రాక్‌లో గర్హాజరు కాకపోవడంతో ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.5,000 నగదు తో పాటు నూతన వస్త్రాలతో మంత్రి కేటీఆర్ ఆమెను సత్కరించనున్నారు. కరోనా సమయంలోనూ అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను అదే పబ్లిక్ హెల్త్ ఉద్యోగిని మెరుగ మారుతమ్మకు జాతీయ స్థాయిలో పురస్కారం లభించిన విషయం విదితమే. గడిచిన తొమ్మిదేండ్ల వ్యవధిలో సూర్యాపేట పురపాలికకు మూడు జాతీయ స్థాయిలో,రెండు రాష్ట్ర స్థాయిలో అవార్డులు రావడం మంత్రి జగదీశ్ రెడ్డి పాలనా మార్క్ కనిపిస్తుంది. మంత్రి జగదీశ్ రెడ్డి అధికారంలోకి రాగానే దత్తత తీసుకున్న ఆత్మకూర్(ఎస్)మండలం ఏపూర్ గ్రామానికి ఇటీవలే జాతీయ స్థాయిలో అవార్డ్ లభించడం ఇందుకు తార్కాణం. జాతీయ స్థాయిలో సూర్యాపేట పురపాలక సంఘానికి శానిటేషన్, స్వచ్ఛత లకు ఒక అవార్డ్, స్వచ్ఛతకు మరో అవార్డ్ లభించగా పర్యావరణం పరిరక్షణ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు దక్కింది. ఇప్పుడు తాజాగా సూర్యాపేట పట్టణంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ తో పాటు మహాప్రస్థానం నిర్మాణాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డ్ ప్రకటించింది.

ధరణి పేరుతో.. దందా

- రిజిస్ట్రేషన్ కు డబ్బులు ఇవ్వాల్సిందే
- బహిరంగంగా లంచం అడిగిన గుట్ట తహసీల్దార్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలందించేందుకే ధరణి తీసుకొచ్చామని ఒకవైపు ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రచారం చేస్తుంటే కింది స్థాయిలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికే నిషేదిత జాబితా పాటు ఇతర సమస్యల్లో రెవిన్యూ అధికారులు రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులు పెడుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయినా కూడా ధరణితో అప్పుడే పాసుబుక్కు వస్తుందన్న సంతోషం రైతుకు ఉన్న లంచం ఇచ్చే పరిస్థితి మాత్రం మారడం లేదనే విషయం గురువారం గుట్ట తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సంఘటనతో బయటపడింది. యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లగా తహసీల్దార్ బహిరంగంగా రైతులను ఐదువేలు రూపాయలు లంచం ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేయడం సంచలనంగా మారింది. తమ దగ్గర అన్ని పత్రాలు సరిగానే ఉన్నాయని రైతులు మొరపెట్టుకున్నా తమకు ప్రోటో కాల్ ఖర్చులు ఉంటాయని రైతులతో వాదించిన విడియో భయటకు వచ్చింది. నెలరోజుల క్రితం గుట్ట తహసీల్దార్‌గా బాద్యతలు స్వీకరించిన శోభన్ బాబు పై ఇప్పటికే అవినీతి ఆరోపణలు వచ్చాయి. డబ్బులు ముట్ట చెబితే ఏ పనైనా చేస్తాడని ఆయనపై ఆరోపణ ఉంది. మండలంలోని ఒక గ్రామంలో వివాదంలో ఉన్న భూమిని రాత్రి 9 గంటలకు వరకు కార్యాలయంలో ఉండి రిజిస్ట్రేషన్ చేశాడని తెలిసింది. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు. తహసీల్దార్ అవినీతి పై విచారణ చేపట్టాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ పాలనలోనే అవినీతి, అక్రమాలు

- మంత్రి, శాసన మండలి చైర్మెన్‌పై విమర్శలు చేస్తే ఉపేక్షించం
- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి హెచ్చరిక మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



కాంగ్రెస్ పాలనలో ఎన్నో అవినీతి, అక్రమాలు, స్కాంలు జరిగాయని, అలాంటి తప్పుడు పనులకు కేరాఫ్ అయిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ అయిన నువ్వు వెన్నెనుక తప్పులు దాచకోని నీతులు మాట్లాడితే సరికాదు...హుందాగా మాట్లాడితే గౌరవంగా ఉంటుంది.. కాని అనునిత్యం జిల్లా అభివృద్ధి కోసం ఆరాటపడే మంత్రి జగదీశ్‌రెడ్డి, ప్రజా సంక్షేమాన్ని కోరుకునే శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిపై విమర్శలు చేస్తే ఉపేక్షించబోమని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి సీఎల్పీ నేత బట్టి విక్రమార్కను హెచ్చరించారు. భట్టి విక్రమార్క నల్లగొండలో చేపట్టిన పాద యాత్ర సందర్భంగా మంత్రి, గుత్తాలపై చేసిన విమర్శలపై గురువారం జిల్లా కేంద్రంలోని డీసీసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ అభివృద్ధి కోసం మంత్రి జగదీశ్‌రెడ్డి ఈ 9 ఏండ్ల కాలంలో సీఎంను ఒప్పించి వేల కోట్ల నిదులు తెచ్చి ఎంత అభివృద్ధి చేసిందో చూస్తూనే కండ్లున్న కబోదిలా మాట్లాడుతావేంది బట్టీ అని ' ప్రశ్నించారు. మీ ఏలుబడిలో నల్లగొండలో నలుగురు మంత్రిగిరి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు ఉమ్మడి జిల్లాలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం పండగా... నేడు 30 లక్షల టన్నుల దాన్యం పండుతున్న విషయం మీ నేతలు చెప్పడం లేదా రాష్ట్రంలో నల్లగొండే నంబర్ వన్ స్థానం అని నీకు తెలియదా అని ప్రశ్నించారు. సీఎంగా కేసీఆర్ వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి చెంది దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. నువ్వు చేసే పాద యాత్రలో జిల్లాకు వచ్చే సాగు నీరు, ప్రజలు తాగే తాగు నీరు, 24 గంటలు అందించే విద్యుత్, జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులు, ఫ్లోరైడ్ బారి నుండి బయట పడ్డ మునుగోడు ప్రజల సంతోషం, కాలేశ్వరం జలాలు, బస్వాపురం, యాదాద్రి టెంపుల్, పవర్ ప్లాంటు నిర్మాణాలు వినటం లేదా జనం చెప్పటం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చేశామని మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంటాయని అన్న ఆయన మొదట మీ పార్టీలో ఉన్న నేతలంతా కొట్లాడటం మానేసి కలిసి ఉండటం నేర్చుకోండి అన్నారు. ఇకపై బీఆర్ఎస్ పార్టీపైనా లేదంటే మంత్రి, గుత్తాలపైనా విమర్శలు చేస్తే ప్రజలు పాదయాత్ర కూడ చేయనివ్వరు అని హెచ్చరించారు.



ఈనాటి పల్లెలే.. రేపటి పట్టణాలకు పట్టుగొమ్మలు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈనాటి పల్లెలే రేపటి పట్టణాలకు పట్టుగొమ్మలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల భాగంగా మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామంలో పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనం ముందు ఎమ్మెల్యే జాతీయ జెండాను గ్రామంలో మహిళలు బోనాలు, బతుకమ్మలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మహిళలతో కలిసి బోనం ఎత్తుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే తెలంగాణలో పల్లెల అభివృద్ధి చెందాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, సర్పంచ్ వెల్సర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, నాయకులు , కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

చందుపట్ల సింగిల్ విండో చైర్మెన్ సస్పెన్షన్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని చందుపట్ల గ్రామ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్ చైర్మెన్ మందడి లక్ష్మీనరసింహారెడ్డిని అధ్యక్ష పదవి నుంచి సస్పెండ్ చేసినట్టు కోర్టు తీర్పునిచ్చిందని వైస్ చైర్మెన్ ఎలిమినేటి మల్లారెడ్డి తెలిపారు. గురువారం ఆయన హైకోర్టులో ద్విసభ్య ధర్మాసనం తీర్పును భువనగిరిలో విలేకరులకు వెల్లడించారు. వివరాలను పరిశీలిస్తే చందుపట్ల సింగిల్ విండో బ్యాంక్ చైర్మెన్ లక్ష్మీనరసింహారెడ్డి సహకార చట్టప్రకారం కాకుండా తన ఇష్టానుసారంగా సహకార బ్యాంక్ నిధులను లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేయగా, ఈ విషయంపై వైస్ చైర్మెన్‌తో పాటు డైరెక్టర్లు జిల్లా వ్యవసాయ సహకార అధికారికి ఫిర్యాదు చేశారు. అవినీతిని నిరూపించడంతో చైర్మెన్‌ను సస్పెండ్ చేశారు. ఆయన సస్పెన్షన్ పై హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. డీసీఓ ఆర్డర్ ను పై కోర్టు తాత్కాలిక ఉపశమనం కింద స్టే ఆర్డర్ ఇచ్చినట్టు తెలిపారు. కాగా ఈ విషయంపై వైస్ చైర్మెన్ హైకోర్టులోని ద్విసభ్యా బెంచ్ లు అపిల్ చేయగా, జూన్ 8వ తేదీన ద్విసభ్య ధర్మాసనం న్యాయమూర్తి సివి భాస్కర్ రెడ్డి స్టేను తొలగించి, కేసును కొట్టివేశారు. హైకోర్టులో స్టేట్ కొట్టివేయడంతో ఆయనను అధ్యక్ష పదవి నుంచి సస్పెన్షన్ చేసినట్టు తెలిపారు.

'ఎండ తీవ్రత దృష్ట్యా పాఠశాలలకు వారం రోజులు సెలవులివ్వాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్టంలో ఎండ తీవ్రత బాగ ఉన్నందున పాఠశాలలకు వేసవి సెలవులు ఈనెల 20 వరకు ప్రభుత్వం పొడగించాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ వేసవి సెలవులు ముగిసినప్పటికిని ఎండ తీవ్రత తగ్గలేదన్నారు. ప్రతిరోజూ ఎండలు 42 నుండి 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని దింతో విద్యార్థులు బడికి రావాడానికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నడూ లేనివిధంగా ఎండల తీవ్రత విపరీతంగా ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పిల్లలను బడికి పంపెందుకు జంకుతున్నారని వాపోయారు.విద్యార్థుల క్షేమం దృష్ట్యా సెలవుల పొడిగింపు కోసం విద్య శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తి చేశారు

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

నవతెలంగాణ- బీబీనగర్

మండలంలోని విద్యుత్ వినియోగదారులు వాళ్ళ సమస్యలపై పరిష్కారం కోసం శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం నందు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఏడి కృష్ణయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోదారులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులకు ఫిర్యాదు చేయగలరని కోరారు. సమస్యలు విద్యుత్ సరఫరా లో తరచూ వచ్చుపోవు, అంతరాయంలో వోల్టేజ్ సమస్య మీటర్ సమస్యలు, బిల్లులో సమస్యలు, కొత్త సర్వీసులు ఇచ్చుట కొరకు, విద్యుత్ మీటర్ పేరు బదిలీ చేయుట, సర్వీస్ కేటగిరీ మార్పు విద్యుత్ సరఫరా పునరుద్దీకరణ, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, బకాయి చెల్లింపులు, తదితర సమస్యలపై వినియోదారుల ఫిర్యాదు మేరకు విచారణ చేసిపరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య

నవతెలంగాణ-హాలియా

కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య విమర్శించారు. గురువారం హాలియా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతన్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని, అలాగే చట్టానికి విరుద్ధంగా నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందని అందోళన వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన 272 రూపాయల కూలీ ఎక్కడ కూడ రావడం లేదని, ముఖ్యంగా ఎండలను దృష్టిలో పెట్టుకోని మే నెలలో కొలతలతో నిమిత్తం లేకుండ ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్లు ఇండ్లు కట్టి పేదలకు ఇస్తామని చెప్పిన బీజేపీ 8 ఏండ్ల మోడీ పాలనలో ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదని, వామపక్షాల పోరాట ఫలితంగా పార్లమెంటు ఆమోదించిన అటవీ హక్కుల చట్టం గ్రామీణ ఉపాధి హామీ చట్టాలను అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం తొక్కి పట్టిందని విమర్శించారు. పెరిగిన ధరల కను గుణంగా గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల కనీస వేతనాల జీవోలను సవరించి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఆధార్, జాబ్ కార్డు, బ్యాంక్ ఎకౌంటు ఆన్‌లైన్ అనుసంధానం పేరుతో కోట్లాదిమంది పేదల పనిని తగ్గించి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల కనుగుణంగా రోజు కూలి. 600 రూపాయలకు ఉపాధి పనిని 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావత్ రవి నాయక్, మండల నాయకులు ఏలే శివ, గ్రామ అధ్యక్షురాలు మేకల లింగమ్మ, కార్యదర్శి కొలుకులపల్లి మహేందర్, నాయకులు కనకరాజు సైదమ్మ, చిత్రం వెంకటమ్మ బొడ్డు సునీత, ఐతగోని శ్రీనివాస్, మేకల గోపయ్య, ఒడ్డుపల్లి చంద్రయ్య, కట్ల సుధా, కొంగ నాగరాజు, ఎర్రమళ్ళ ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శుక్రవారం 16 జూన్ 2023

అగ్గి కురుస్తుంది.. ఒక్కపూట బడులు పెట్టండి

● బీసీ ఉపాధ్యాయ సంఘం డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్రం అంతటా వడగాడ్పులు వీస్తున్నాయని, 40 డిగ్రీల నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నదున ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలకు ఒక పూట బడులు అమలు చేయాలని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కొన్నే శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నల్ల మేకల వెంకయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎండ వేడి దెబ్బకు అక్కడ అక్కడ కొంతమంది పిల్లలు, ఉపాధ్యాయులు సొమ్మసిల్లి పడి హాస్పిటల్ పాలు కావడం, కొంత మంది మరణించడం కూడా జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వాతావరణం చల్ల బడేంత వరకు ఒంటి పూట పాఠశాలలు నడుపుటకు అనుమతించి విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.

నేడు పట్టణ ప్రగతి దినోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, 8.30 గంటలకు ఎన్జీ కళాశాలలో ముగ్గుల పోటీలు, 10 గంటలకు ఎన్జీ కళాశాల నుండి ర్యాలీ, 12 గంటలకు క్లాక్ టవర్ వద్ద మానవహారం కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా సాయంత్రం 5 గంటలకు క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసే సభలో విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రైతు రుణమాఫీ వెంటనే చేయాలి

● సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోర్ర శంకర్‌నాయక్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతులకు లక్ష రుణమాఫీ వెంటనే చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాజవరం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ముందు సీపీఐ(ఎం) రాజవరం గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణలో అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన లక్ష రుణమాఫీని అమలు చేయటంలో పూర్తిగా విఫలం చెందారన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేయకుండా ఇతర రాష్ట్రాల్లో రైతులకు కోట్ల రూపాయలు ఇవ్వడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే చేయాలని లేని పక్షంలో గ్రామస్థాయిలో రుణమాఫీ సాధన కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి బుర్రి సైదయ్య సీపీఐ(ఎం) నాయకులు బుర్రి లక్ష్మయ్య,సెక్స్ చాంద్ పాషా, కటకం బ్రహ్మయ్య, చిన్న అంజయ్య బీ.రవీందర్, ఆర్.సామ బజ్జు, ఎస్.రాజానాయక్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస శిక్షణలో ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలానికి చెందిన సారెడ్డి కృష్ణారెడ్డి ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ పొందారు. గురువారం శిక్షణ ముగింపు సందర్భంగా ప్రతిభ కనబరిచిన సారెడ్డి కృష్ణారెడ్డి కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంస పత్రం అందించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను పొందిన శిక్షణతో ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ అందించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీస్తానని తెలిపారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి గురు కాకుండా ఉండేందుకు శిక్షణ ఇవ్వనట్లు తెలిపారు.

రేషన్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-చండూర్



మండలంలోని ఉడుతలపల్లి గ్రామంలో నూతన రేషన్ షాపును చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి రవి కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాల మేరకు రేషన్ షాప్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ వస్తువులు ప్రజలకు అందించాలని, రేషన్ డీలర్లు సమయపాలన పాటించి అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఓ అర్చనరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పాటల వెంకన్న, ఎంపీటీసీ కావలి మంగ ప్రసాద్, సర్పంచు అలివేలు ఓంకారం, వార్డు మెంబర్ర బొమ్మరబోయిన వెంకన్న తదితరలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన నలమాద రాజు యాదవ్, భీమనబోయిన విజయ్‌యాదవ్ ఇరువురు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఇరువురు మృతదేహాలను సందర్శించి ఆయా కుటుంబాలకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు వెంకటేష్, జ్యోతిబసు, చెనగాని జానీబాబు, ముచ్చపోతుల సైదులు, జింజిరాల తిరుమలేష్, గోపి, బాలకృష్ణ, కాటమయ్య, నక్కా రాంబాబు ఉన్నారు.

బాలరాజు యాదవ్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణంలోని కనకదుర్గ సెంటర్ వద్ద రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకదారుల ఫెడరేషన్ చైర్మెన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్‌ను మున్సిపాలిటీ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా చిట్యాల మున్సిపాలిటీకి అహ్వానించి సన్మానించారు. చిట్యాల మున్సిపాలిటీ వచ్చిన గొల్ల కురుమలకు ముఖ్యమంత్రి కేసీఆర్ రెండో విడత గొర్రెల పంపిణీ చేయనున్నారన్నారు. సుమారు 9500 యూనిట్లు నల్లగొండ జిల్లాకి ఇస్తున్నారని, అలాగే భర్త పేరు మీద గొర్ల యూనిట్ పేరు వచ్చినప్పటికీ ఆ భర్త చనిపోయినట్లయితే భార్య పేరు మీదకి వచ్చే విధంగా ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కురెళ్ళ లింగస్వామి కౌన్సిలర్, సత్తయ్య, చిట్యాల మున్సిపాలిటీ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ బిక్షంరెడ్డి, రుద్రవరం యాదయ్య, ఏళ్ళ బయన్న, నక్క మల్లేష్, నక్కనబాయిన రాజయ్య, ఆవుల ఆనందు, అగు అశోక్, రేముడల ఆనంద్ జిట్ట చంద్రకాంత్, గంటా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగునికి అండగా ఏకే ఫౌండేషన్

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం జగ్ రామ్ తండాలో కూలీ చేసుకొని జీవనం సాగించే నిరుపేద కుటుంబానికి చెందిన సపావత్ శ్రీనునాయక్ - సుగుణ కుమారుడు బాలాజీ నాయక్ పుట్టుకతో అంగ వైకల్యం, బుద్ధి మాంద్యంతో జన్మించారు. బాలునికి రెండు కాళ్ళు చచ్చుబడిపోయి తన స్వంతగా కదలేని స్థితిని తెలుసుకొని ఏకే ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్ నేనున్నానంటూ ఆత్మీయంగా పలకరించి మనలో మనం మనకై మనం కార్యక్రమంలో భాగంగా జగ్ రామ్ తండాని సందర్శించి, గ్రామ దైవం బాలాజీ గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి సన్నిధిలో వికలాంగుడైన బాలుడు బాలాజీ నాయక్‌కి వీల్ చైర్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడారు. సాగర్ నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాలకి ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభావత్ నరేష్‌నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు రమావత్ నరేష్ నాయక్, మున్నూరు కాపు జిల్లా ఉప అధ్యక్షుడు తుమ్మరగోటి రమేష్, సక్రూ, లక్ష్మణ్, తిరుమల్, వెంకట్, అంజి, మోతిలాల్, రాందాస్, బాలు, మన్నెం కోటి, అనిల్, శేఖర్ గౌడ్, మోహన్ చారి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా గురువారం ఆమనగల్లు గ్రామ పంచాయతీలో "తెలంగాణ పల్లే ప్రగతి దినోత్సవం" సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్‌గా ఎల్గవల్లి నర్సయ్యను ఏఎస్‌వో, గ్రామ సర్పంచ్ వల్లంపట్ల ఝూన్సీ, ఎంపీటీసీ మేక లలిత, గ్రామ అధికారులు శాలువాతో సత్కరించి, ప్రశంస పత్రం అందజేశారు.

పల్లెల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

● ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి



నిడమనూరు

నవతెలంగాణ-నిడమనూరు

పల్లెలు అభివృద్ధి చెందినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఉట్కూరు గ్రామంలో పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు దశాబ్ది వేడుకల సందర్భంగా సఫాయి కార్మికులకు సామాగ్రి అందించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఇశ్రం విజయకు మంజూరైన రూ.20 వేల చెక్కునూ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలో అన్నీ రాష్టలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసి కేశాబోయిన జానయ్యగౌడ్, మెరెడ్డి సత్యనారాయణరెడ్డి, పాములురి నర్సింహాచారి తదితులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ రూరల్

పల్లెల అభివృద్ధికి ఎనలేని కృషి

-ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్ : తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల సమగ్ర అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్‌లో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవంలో ఆయన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణలోని పల్లెలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఏర్పడిన బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలోని ఇంటింటికి తాగునీరు, అంతర్గత రోడ్లు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు వంటి అనేక కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. తెలంగాణ రాకముందు గ్రామాల్లో కరెంటు కోతలతో ప్రజలు రైతులు నానా ఇబ్బందులు పడే వారిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ముందుచూపుతో వ్యవహరించడం పట్ల ప్రజలకు, రైతులకు నేడు 24 గంటల విద్యుత్తు అందుతుందని చెప్పారు. కొత్తగా ఏర్పడిన శ్రీనివాస్ నగర్ గ్రామ అభివృద్ధిలో ముందంజలో ఉందని తెలిపారు. గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం తను కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పల్లెల సమగ్ర అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ పల్లెప్రగతి కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేసి గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈనెల 19 న నిర్వహించే హరితోత్సవం కార్యక్రమానికి అధికారులు, ప్రజలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. స్థానిక సర్పంచ్ భోగవేల్లి వెంకటరమణచౌదరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంపీటీసీ సుజాత, ఉపసర్పంచ్ అచ్యుతరామయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



డిండి

తెలంగాణలో పల్లెలు దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

డిండి : తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు దేశానికే ఆదర్శం అని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం డిండి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయని తెలిపారు. గ్రామలే దేశానికి పట్టుకోమ్మలు అనే నానుడిని వందశాతం అమలు చేసి చూపించిన గోప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు. పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు, ఆర్డీవో గోపిరాం, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్లు తుం నాగార్జున్ రెడ్డి, మాధవరం శ్రీనివాస్ రావు, యంపిడిఓ గిరిబాబు, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, గిరమోని శ్రీను, మేకల కాశన్న, వావిళ్ళ నలయ్య తదితరులు పాల్గొన్నారు.



చండూరు

చండూరు : తెలంగాణ దశాబ్దాలలో భాగంగా గురువారం గట్టుప్పల మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ కుమారి ఈడం రోజా ఆధ్వర్యంలో ఘనంగా పల్లె ప్రకృతి దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ నుండి సపాయన్న సలాం సపయమ్మ సలాం అంటూ ర్యాలీ ప్రారంభమై వైకుంఠధామం డంపింగ్ యార్డ్ పల్లె ప్రకృతి వనం నర్సరీ క్రీడా ప్రాంగణంల ద్వారా గ్రామపంచాయతీకి చేరుకొని సర్పంచ్ ఇడం రోజా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ కార్మికులకు అవార్డులు అందజేసి గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాతో సర్పంచ్, స్థానిక తహశీల్దార్ వీ.లావణ్యలచే శాలువాలతో సత్కరించారు. సిబ్బందికి యూనిఫాం, షూస్, గ్లౌసెస్, తదితరాలను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్ యార్డ్‌లు ఏర్పాటు చేసుకుని ప్రగతి పదంలో ముందుకు గ్రామాలు వెళ్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన అవార్డులతో మన రాష్ట్రానికి వచ్చిన అవార్డులు నిదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండల సాధకుడు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇడం కైలాసం, వార్డ్ సభ్యులు శంకరయ్య నాగమణి కార్యదర్శి షఫీ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్

నకిరేకల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కడపర్తి, చందంపల్లి, నెల్లిబండ, గొల్లగూడెం, తాటికల్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాన్ని, ట్రాక్టర్, టాంకర్‌లను మామిడి తోరణాలతో అలంకరించి ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అధికార చేత జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి మాల ధనలక్ష్మి నగేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు నాగమణి, సరస్వతి, కొండ ప్రవీణ్, కోటమ్మ, రవీంద్ర చారి ప్రజలు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలో ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలలో జాతీయ జెండాను పరిష్కరించారు. అందులో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం, హరిత దినోత్సవం ఏనుగులదోరి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ ప్రేమ్ చందర్, ఎంపిడిఓ గుండె గొని యాదగిరిగౌడ్, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, సర్పంచ్ మహేశ్వరం సతీష్, పంచాయతీ కార్యదర్శి వేముల అంజలి, మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా జెడ్పి సిఈఓ ప్రేమ్ చందర్, ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సంపద వనాన్ని ఆయన పరిశీలించారు. ఈయన వెంట ఎంపీడీవో గుండగోని యాదగిరిగౌడ్, ఉపాధి హామీ ఇంజనీర్ రాంబాబు ఉన్నారు.

2021 తర్వాత జారీ చేసిన ధ్రువీకరణ పత్రం చెల్లుబాటు

● కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వెనుకబడిన తరగతులకు చెందిన వృత్తిదారులకు ఆర్థిక సాయం అందించడానికి 2021 ఏప్రిల్ 1 తరువాత జారీచేసిన ఆదాయ ధృవీకరణ పత్రం చెల్లు బాటు అవుతుందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఆదాయ ధృవీకరణ పత్రాల జారీ కోసం తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగ వలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రకటనలో స్పష్టం చేశారు.

శిథిలావస్థకు తహసీల్దార్ కార్యాలయం

● మరమ్మత్తులు చేయించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నిడమనూరు



నిడమనూరు తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరిందని, వెంటనే మరమ్మత్తులు చేయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో బృందంతో కలిసి తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. 2005 సంవత్సరంలో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం 20 సంవత్సరాలు పూర్తి చేసుకోకుండానే శిథిలావసకు చేరిందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం పనులు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. భవనం పై పెచ్చులు ఏ క్షణాన విరిగి మీద పడతాయని సిబ్బంది, కార్యాలయానికి వచ్చి పోయేవారు భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. రోజు సీలింగ్ పెచ్చులు ఊడి కింద పడుతున్నాయని ప్రశాంతంగా సిబ్బంది విధులు నిర్వహించలేకపోతున్నారని పేర్కొన్నారన్నారు. పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి తహశిల్దార్ కార్యాలయం మరమ్మతులు పకడ్బందీగా చేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, కుంచెం శేఖర్, వింజమూరు శివ, ముత్యాల కేశవులు, వింజమూరు పుల్లయ్య తదితరులు ఉన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి

● కౌన్సిల్ సమావేశంలో చైర్మెన్ భార్గవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ తెలిపారు. గురువారం సుందరయ్య పార్కులు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి చేసినట్టు తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీ, వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 15వ ఆర్థిక ప్రణాళిక నిధులు అన్ని వార్డులకు సమానంగా కేటాయిస్తామని తెలిపారు. అనివార్డుల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఈ నెల 16న ఏఆర్సి ఫంక్షన్ హాల్‌లో జరిగే పట్టణ ప్రగతి దినోత్సవం జయప్రదం చేయాలని కోరారు. అన్ని వార్డుల నుండి జన సమీకరణ చేయాలని కోరారు. 24వ వార్డు కౌన్సిలర్ కుందూరు నాగలక్ష్మి ఆత్మహత్య పట్ల కౌన్సిల్ సమావేశం సంతాపం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, డీఈ సాయి లక్ష్మి, టీపీఎస్ సోమయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ -నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు చెందిన లింగంపల్లి రామ్మూర్తి అనారోగ్యంతో మృతి మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను గురువారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా పాలడుగు కృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరో వార్డుకు చెందిన పొదుపుగంటి వెంగల్‌రావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని గోరింకలపల్లి గ్రామానికి చెందిన జాజుల జానమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన చెట్టుపల్లి ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్లు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి కృషి

నవతెలంగాణ-డిండి



డిండి ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవనం నిర్మాణానికి కృషి చేస్తానని దేవరకొండ శాసన సభ్యులు, జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రికి నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆరోగ్య మంత్రి హరీష్‌రావుతో ఫోన్‌లో మాట్లాడారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి అని ఆయన డాక్టర్ శైలికి సూచించారు. వారం రోజుల్లో అంబులెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. డిండి ప్రాథమిక ఆసుపత్రిని కమ్యూనిటీ ఆసుపత్రిగా మార్పు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు, ఆర్డీవో గోపిరాం, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్లు తుం నాగార్జున్ రెడ్డి, మాధవరం శ్రీనివాస్ రావు, డాక్టర్ శైలి, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, ఎంపీటీసీ వెంకటయ్య, మల్‌రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గిరమోని శ్రీనివాస్, తిరపతయ్య, మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందాం

● పార్టీ శ్రేణులకు జయవీర్ పిలుపు

నవతెలంగాణ-పెద్దవూర




తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామని జానారెడ్డి తనయుడు, కాంగ్రెస్ యువజన రాష్ట్ర నాయకుడు జయవీర్ అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో జయవీర్ చేపట్టిన గిరిజన చైతన్య యాత్ర టీపీసీసీ డిలిగేట్ నంబర్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజుకు చేరింది. మండలంలోని సుద్దభావితండా, పాల్తీతండా, మర్రిపూరితండా, రామన్నగూడెం తాండ, పొట్టేవాని తాండ, నీమానాయక్ తండాలో యాత్ర కొనసాగింది. గిరిజన మహిళలు గిరిజన సంప్రదాయ పద్ధతులతో నృత్యాలు చేస్తూ అభిమానులు గిరిజన యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జయవీర్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, ఎడమకాలువ పరిధిలో 42 లిఫ్ట్‌ల నిర్మాణాలు జనారెడ్డి హయంలోనే జరిగాయని తెలిపారు. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఐదు లక్షలు, ప్రతిమహిళకు 500 లకే గ్యాస్, నిరుద్యోగ భృతి 4,000 లు, కర్నాటకలో మాదిరిగా ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20,0000 ఏక కాలంలో రుణ మాఫీ వంటి పథకాలు అమలావు తాయని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితులకు మూడుఎకరాలు భూమి ఇస్తామని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని, పోడుభూములకు పట్టాలు ఇస్తామని, మాయమాటలతో మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామని, దానికి గాను ప్రతి కార్యకర్త ఒక సైనికుడై కదం తొక్కలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మండల అధ్యక్షులు పబ్బు గిరి, జిల్లా నాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, పుచ్చకాయల రమణారెడ్డి, ఎంపీటీసి గోదాల నారాయణరెడ్డి, సర్పంచ్ తుమ్మలపల్లి లలిత వెంకట్‌రెడ్డి, కల్లూరి వెంకటేశ్వరెడ్డి, పిఏసిఎస్ డైరెక్ట్ చీనా నాయక్, పాల్తీ శ్రీనునాయక్, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎస్సి సెల్ అధ్యక్షులు దండు బిక్షం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కిలారి మురళి కృష్ణ, శిశుపాల్ రెడ్డి, మేరావత్ ముని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -డిండి

డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీకి చెందిన సారికి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు. గ్రామ సర్పంచ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి నాయక్ గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కోబిఆప్షన్ సభ్యులు మాగని భాస్కర్, సారిక రామయ్య వున్నారు.



కరపత్రం విడుదల

నవతెలంగాణ -ఆత్మకూరుఎస్



మండల కేంద్రంలో నిర్వహించిన పీవై ఎల్ మండల కమిటీ సమావేశంలో ఈ నెల 24న చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న మహాసభ కరపత్రాలను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు ఇరుగు నరేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, సుధాకర్ రెడ్డి, వెంకన్న, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-నాగారం



మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన రావుల మల్లయ్య ఎద్దు తన వ్యవసాయ క్షేత్రంలో రోజువారీగా మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో గురువారం మృతి చెందింది. సుమారు రూ.70వేల వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

కల్నల్ సంతోష్ బాబు త్యాగం చిరస్మరణీయం



- మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కల్నల్ సంతోష్ బాబు త్యాగం చరిత్ర పుటల్లో చిరస్మరణీయంగా నిలిచి పోతుందని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. కల్నల్ సంతోష్ బాబు మూడో వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక కోర్టు చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూల మాల వేసి మంత్రి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం త్యాగం చేసిన సంతోష్ బాబు వర్తమానానికి స్ఫూర్తి దాయాకంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,గ్రంథాలయ జిల్లా చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ చైర్మెన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

చైనా ముష్కర్ల దాడిలో అమరుడైన కల్నల్ సంతోష్ బాబు మూడవ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక కోర్టు చౌరస్తా(సంతోష్ బాబు చౌరస్తా) వద్ద గల సంతోష్ బాబు విగ్రహం వద్ద ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొని బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కల్నల్ సంతోష్ బాబు సతీమణి సంతోషి, తల్లిదండ్రులు బిక్కుమళ్ళ వెంకటేశ్వర్లు, మంజుల, పట్టణ ప్రముఖులు,వైశ్య ఫెడరేషన్ నాయకులు, వాసవి క్లబ్ సభ్యులు,సుమన్ యువ సేన సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై నవ బంగారు రాష్ట్రం కోసం కృషి చేయాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ- చివ్వెంల



ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై నవ బంగారు తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. గురువారం మండలంలోని తిరుమలగిరి(జి) గ్రామంలో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏండ్ల పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలో అడుగుడిన సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుండి 22వ తేదీ వరకు పండుగల జరుపుకొనుటకు అన్ని ఏర్పాటు చేసిందని, పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా 10 సంవత్సరాలలో గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియపరుస్తూ 2014 కంటే ముందు తర్వాత జరిగిన అభివృద్ధిని కండ్లకు కట్టినట్టుగా వివరిస్తూ ,ప్రజలకు తెలిసే విధంగా నాడు నేడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వివరిస్తున్నారని తెలిపారు.అధికారుల కృషితో తెలంగాణ అభివృద్ధి చెందిందని అధికారుల సమిష్టి కృషి వల్ల రాష్ట్ర జీడిపి పెరిగిందని అన్నారు. ఐటీ రంగం అభివృద్ధి పరిచి రాష్ట్రంలో 1,32 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, అలాగే పలు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. గ్రామ సర్పంచ్ కంచర్ల నిర్మల గోవింద్ రెడ్డి గ్రామాభివృద్ధి గురించి చక్కగా వివరించారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మహిళా సంఘాలకు శ్రీనిధి ద్వారా పది రెట్లు ఎక్కువగా రుణాలు అందజేస్తున్నామని, మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను అన్ని ఒక బ్రాండ్ పేరుపై ఇతర రాష్ట్రాలకు విక్రయించేందుకు త్వరలో ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో ముందుగా 10 ఏండ్లలో సాధించిన ప్రగతిని డిఎల్పిఓ సాంబి రెడ్డి చదివి వినిపించారు. పావని మహిళా మండలి సభ్యురాలు తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. సీపీఓ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పల్లె ప్రగతి గురించి తెలిపారు. అనంతరం సలాం అన్న- సఫాయన్న కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బందికి ఏకరూప దుస్తులు అందజేసి సన్మానించి ,ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో సురేష్ కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మి డిఎల్పిఓ సాంబి రెడ్డి, ఎంపీఓ గోపి, ఏపీఓ నాగయ్య, మండల వ్యవసాయ అధికారి ఆశా కుమారి, ఏపీఎం రాంబాబు, ఏఈ లింగనాయక్, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ,అధికారులు పాల్గొన్నారు.



రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి

- ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ప్రభుత్వం ఇటీవల పిఎసిఎస్‌కు కేటాయించిన రెండు ఎకరాలలో అతి త్వరలో నిర్మించనున్న గోదాములు, కోల్డ్ స్టోరేజ్ బిల్డింగుల నిర్మాణంలో భాగంగా ముందస్తుగా నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణనికి ఆమె శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అనంతరం చైర్మెన్ ఆవుల రామారావు మాట్లాడుతూ కోదాడ పరిసర ప్రాంతాల్లో రైతులకు ఎక్కడ కూడా కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం లేనందున రైతుల సౌకర్యార్థం అతి త్వరలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బూడిగం నరేష్, డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్‌రావు, ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, సీతారామయ్య, చంద్రమౌళి, గోబ్రా, సోమపంగు పార్వతి, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, శెట్టి శ్రీనివాసరావు, సీఈఓ మందా వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రం అందుకున్న బిల్ కలెక్టర్

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పస్తాల గ్రామంలో బిల్ కలెక్టర్‌గా ఉత్తమ సేవలు అందిస్తున్న బుక్క అంజయ్యని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామ సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మ గురువారం ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుక్క అంజయ్య మాట్లాడుతూ తన సేవలు గుర్తించి ప్రశంస పత్రాన్ని అందించినందుకు సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మకు, పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన తండాలో గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-పాలకీడు



మండల పరిధిలోని మేగడం పాడు తండా గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ భూక్యా రాంబాయి రవినాయక్‌లు, ఎంపీపీ గోపాల్‌నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో మారుమూల గిరిజన తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పడడం, స్వయం పాలనలో గిరిజనులకు ప్రాధాన్యత దక్కడం పట్ల బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రవినాయక్ ఆనందం వ్యక్తం చేశారు. ఎన్ఆర్‌జీఎస్ నిధుల నుండి 20 లక్షలు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శాంక్షన్ అయినట్టు సర్పంచ్ తెలిపారు. ఈ నిర్మాణానికి అవసరమైన రెండు గుంటల స్థలాన్ని తామే ఇచ్చామన్నారు. పంచాయతీ నిర్మాణానికి సహకారం అందించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయభద్రు, స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ శారద, వార్డు మెంబర్లు అంజి, ధనావత్ సరోజ రమేష్, బొబ్బ వెంకట్ రెడ్డి, సైదులు, గోపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శప్రాయులు కోవూరి రామ సైదయ్య, మంగమ్మ దంపతులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మంచితనానికి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండే కోవూరి రామ సైదయ్య, మంగమ్మ దంపతులు ఆదర్శప్రాయులని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోవూరి వెంకట్‌రావు నివాసంలో రామ సైదయ్య మూడవ వర్ధంతి సందర్భంగా మాజీ సర్పంచ్, డీసీసీ ఉపాధ్యక్షులు పారా సీతయ్యతో కలిసి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. రామ సైదయ్య, మంగమ్మ దంపతుల పేరుతో సేవా కార్యక్రమాలు చేపట్టి వారి పేరును పదికాలాలపాటు ప్రజల్లో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కోవూరి వెంకట్రావు, లక్ష్మణ్‌రావు, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యలగందుల నరసయ్య, తోట శ్రీను, యడవల్లి బాల్‌రెడ్డి, వాల్యానాయక్, సన్నీరు మురళి, సన్నీరు వెంకయ్య, చాప గోవిందరావు, పొనుగోటి సైదులు, ఆవుల గోపి, చింతలపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పరివర్తన ఎరా ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని టీటీడీ కల్యాణ మండప సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పరివర్తన్ ఎరా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను డాక్టర్ జాస్తి సుబ్బారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఫైనాన్స్‌లో విప్లవాత్మక మార్పులు చేసే దిశగా యువత తొలి అడుగులు వేయాలని అన్నారు. కంపెనీ కస్టమర్‌లకి సులభతరమైన రుణాన్ని నిబద్ధతతో అందించాలన్నారు. వారి నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి రుణాన్ని అందించడంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటరత్నం బాబు, వ్యవస్థాపకుడు నవనీత్ సింగ్ వాలియా, సుదీప్ పట్టాచార్య, మేనేజర్ మహేష్, పాల్గొన్నారు.

గ్రామాల్లో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయి



నవతెలంగాణ -చిలుకూరు

గ్రామాల్లో విప్లవాత్మకమైన మార్పులు సంభవించినయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యాన్ని తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు గ్రామాలు ఎలా ఉన్నాయో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. గ్రామాల్లో భూముల విలువ పెంచిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, బజ్జూర్ వెంకటరెడ్డి, తాళ్లూరి శ్రీనివాస్, అక్కినపల్లి జానకి, రామాచారి, దొడ్డ సురేష్, అలసకాని జనార్ధన్, భాష్యం సైదులు, బెల్లంకొండ నాగయ్య, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో ఈదయ్య, వట్టికూటి ధనమూర్తి, సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి దినోత్సవాన్ని జయప్రదం చేయండి



- మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

నేడు పట్టణంలో నిర్వహించే తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలనా శాఖ ద్వారా ఇచ్చిన ఆదేశాల ప్రకారంగా చేపట్టవలసినదిగా సూచించారు. శుక్రవారం ఉదయం 10.30 నిమిషాలకు పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద మానవహారం కార్యక్రమం , మున్సిపాలిటీ కార్యాలయంలో 11.15 నిమిషాలకు జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోనే గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్లో పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విచ్చేయుచున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధికారులు ప్రజ్ఞా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, పురపాలక కౌన్సిలర్స్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చెత్త సామాన్లతో నిండిపోయిన పాఠశాల

నవతెలంగాణ -చివ్వెంల

మండలంలోని బండమీది చందుపట్లలో పాఠశాల చెత్త సామాన్లతో నిండిపోయిందని డీఎస్ఓ జిల్లా కార్యదర్శి భాష వంగు సునీల్ విమర్శించారు. గురువారం మండలంలోని బండమీది చందుపట్ల పాఠశాలను డీఎస్ఓ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదిలో భవన నిర్మాణానికి సంబంధించిన సామాన్లతో నిండిపోగా పాఠశాల పరిసరాలు మొత్తం చెత్త చెదారంతో నిండిపోయి ఉండడాన్ని గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని పేర్కొంటున్నప్పటికిని పాఠశాలలలో కనీస వసతులు కల్పించలేని దుస్థితిలో ఉందన్నారు. కనీసం మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో విద్యార్థులు పాఠశాల మధ్యలోనే ఇంటికి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి పాఠశాలలో తరగతి గదులను వినియోగం లోకి తెచ్చి పాఠశాలలో పాఠాలు కొనసాగించాల్సిన అవసరముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి వెంకటేష్, ఎర్ర సుమన్, యాతాకుల నరేందర్, మధుసూదన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు

- ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్

నవతెలంగాణ- తుంగతుర్తి



పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్న గాంధీజీ కలలను నిజం చేస్తూ నేడు తెలంగాణ గ్రామ పంచాయతీలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని ముస్తాబు చేసి వేడుకలు నిర్వహించారని తెలిపారు.2023లో దేశవ్యాప్తంగా 2.5 లక్షల గ్రామపంచాయతీలు పోటీ పడగా 46 పురస్కారాలకు గాను 13 పురస్కారాలు తెలంగాణకే దక్కాయన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గత ఎనిమిది సంవత్సరాలుగా గ్రామాలలో చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్న,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లైన దిలీప్ రెడ్డి, స్టాలిన్, పాషా, మమత,వెంకటేశ్వర్లు ను దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ తో కలిసి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్,పూసపల్లి దశరథ,జిలాని కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ -గరిడేపల్లి

అప్పన్నపేటకు చెందిన నాగరాజు మరియు శంభు రాణీ ల కుమారుడు దేవన్ష్ ఇటీవల న్యూరో బ్లాస్తోమ అనే వ్యాధితో బాధ పడుతూ 6 లక్షలకు పైగా ఖర్చు చేసిన నయం కానీ వ్యాధి మరల ఆపరేషన్ చేయాలని స్టార్ హాస్పిటల్ డాక్టర్స్ నిర్ణయించారు అందుకు గాను స్ట్రీట్ సోషల్ సర్వీస్ (%టూరా%) అనే ఒక స్వచ్ఛంధ సంస్థ ముందుకు వచ్చి సుమారు 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఇట్టి సందర్భంగా ఆ సంస్థ సభ్యుడు వరుణ్ మాట్లాడుతూ, దీనికి ముందుండి సహాయపడిన రంగా చారీ గారు, ఆమోదిని హెల్పింగ్ హాండ్స్, నవ్య గారికి %వీక్షజు-జక్మీరాఘ్గీ% సోషల్ మీడియా మరియు %టూరా% సోషల్ మీడియా లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఇంకా ఎన్నో ఇటువంటి ఈవెంట్స్ కి సహాయం కోరారు. ఇట్టి సందర్భమున ఆ సంస్థ సభ్యుడు వరుణ్ మరియు ఆ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్

నవతెలంగాణ- నేరేడుచర్ల



మండలంలోని కల్లూరు గ్రామ పారిశుధ్య కార్మికులను సన్మానించిన గ్రామ సర్పంచ్ నాగరాజు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవంను గురువారం కల్లూరు గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లెపంగు నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినంకా, గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నందిపాటి నాగవేణి గుర్వయ్య,పంచాయతీ కార్యదర్శి పద్మ ,స్పెషల్ ఆఫీసర్ సైదులు,వార్డు నెంబర్‌లు రెడపంగు ఉపేంద్ర,కోదాటి కృష్ణయ్య, అంగన్ వాడీ టీచర్స్ భూదేవి,సబ్జాతా,వీబీకేలు రాజ్యం ,సుక్కమ్మ, ఆశా కార్యకర్తలు ఉపేంద్ర, రాణి,సైదమ్మ పాల్గొన్నారు.

మిత్రుడిని కోల్పోవడం బాధాకరం

నవతెలంగాణ-కోదాడరూరల్



మిత్రుడు రిటైర్డ్ టీచర్ చంద్రమోహన్‌ను కోల్పోవడం బాధాకరమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్ అన్నారు. ఇటీవల చంద్రమోహన్ మరణించారు. గురువారం పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో ఆయన చిత్రపటానికి తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీ శంకర్ నివాళులర్పించారు. ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కేఆర్ఆర్ కళాశాలలో తన సహవిద్యార్థిగా, మంచి మిత్రుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మెన్‌తో పాటు పొట్లూరి ఈశ్వరరావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎండీ.ఖలీల్ అహ్మద్, మండల విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.



సర్వర్ డౌన్‌తో ప్రజల ఇక్కట్లు

- రూ. లక్ష రుణం కోసం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు క్యూ

నవతెలంగాణ -బొమ్మలరామారం

స్థానిక తహసీల్దార్ కార్యాలయం కుల, ఆదాయ ధ్రువకరణాల పత్రాల కోసం వచ్చిన ప్రజలతో రద్దీగా మారింది. కుల వృత్తులు, చేతి వృత్తులు చేసుకునేవారికి తెలంగాణ ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం ప్రకటించిన విషయం తెలిసిందే.ఆ పథకంలో అప్లై చేసుకోవడానికి కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా జతపరచాలని నిబంధన పెట్టడంతో ప్రజలు మీ సేవ, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. కనీసం మీ సేవ దగ్గర నీడ లేకపోవడంతో అక్కడక్కడ చెట్ల కింద ముచ్చటిస్తున్నారు. అప్లికేషన్ తీసుకుని తహసిల్దార్ కార్యాలయంలోనికి రాగానే సంబంధించిన సర్వర్ డౌన్ కావడం,సైట్ ఓపెన్ అవ్వకపోవడంతో మండుటెండలో ప్రజలు తీరు ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు దరఖాస్తుదారులతో సందడి కనిపిస్తుంది. లక్ష రూపాయలు మాట దేవుడుకు ఎరుగు, ఈ ఎండకు తిరిగి తిరిగి ప్రజలు స్పృహ కోల్పోయి పడిపోయే ప్రమాదం ఉందని, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక సాయం పథకాన్ని దరఖాస్తుల సమర్పణకు గడువు 20 ముగియనున్నది. కొద్దిరోజులు సమయమే ఉండడంతో దరఖాస్తుదారులు నాన్న ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించి ప్రజలు బాధలు తీర్చాలని కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో గురువారం హైదరాబాద్లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల తొమ్మిది సంవత్సరాల పాలనలో ప్రజలు అసహనంతో ఉన్నారని తెలిపారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. పార్టీలో చేరిన వారు దోనూరి దాస్ రెడ్డి, సోమ జితేందర్ రెడ్డి, మురళి యాదవ్, రంగాపురం ప్రభాకర్, ఎస్ నర్సిరెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహా గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్, విజయ్ యాదవ్, వ్యాస నర్సింహారెడ్డి, సుర్కంటి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మొద్దు

- జిల్లా వ్యవసాయ ఆధికారిఅనురాధ

నవతెలంగాణ -భువనగిరిరూరల్



జిల్లా కేంద్రం లో ఉన్నటువంటి మాసుకుంట రైతు వేదికలో తెలంగాణ ఆగ్రోస్ కార్పోరేషన్ , వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల నిర్వాహకుల తో 2023-24 వానా కాలం సీజన్ ప్రారంభమైన సందర్భంగా యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె అనురాధ అవగహన కార్యక్రమానికి హాజరై , మాట్లాడారు. ఏ ఆర్ ఎస్ కె నిర్వహకుల కు సీజన్ కి ముందస్తు ప్రణాళికా తో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచుకొని జిల్లా రైతాంగానికి నాణ్యమైన సేవలు అందించాలి, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్స్ తగిన విధంగా మెయింటైన్ చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రో స్ అధికారి జె ఏ కె విన్సన్ మా ఆగ్రో స్ కేంద్రాలు మండలానికి రెండు లేదు మూడు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉన్నవనీ, వాటికి మేము నాణ్యతలో పేరుగాంచిన కంపెనీలతో ఒప్పందం చేసుకొని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, తెలంగాణ సిరి (సిటీ కంపోస్టు),ఆర్గానిక్ ప్రొడక్ట్స్, టార్పలిన్లు, స్ప్రేయర్స్, డ్రోన్స్ , రోటవేటర్లు ఆగ్రో స్ కేంద్రాల కి సరఫరా చేసి కేంద్రాల ద్వారా నాణ్యమైనవనీ, సరసమైన ధరలో రైతులకు అందిస్తున్నామని, సేవలను జిల్లా రైతుల అందరూ వినియోగించుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ ఏ డి ఏ దేవ్ సింగ్ , అగ్రో స్ మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్ మనిష్ కుమార్ , జిల్లాకి సంబంధించిన ఏ ఆర్ ఎస్ కె నిర్వాహకులు పాల్గొన్నారు.

'సంక్షేమమంటే రైతులకు సంకెళ్లు వేయడమేనా'

నవతెలంగాణ- ఆలేరురూరల్



రైతు కండ్లల్లో కన్నీళ్లు.. రైతు చేతులకు సంకెళ్లు వేయడమేనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం మండలంలోని కొల్లూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రభుత్వాలు అని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భువనగిరి మండలం రాయగిరి గ్రామంలో ఇప్పటికే జాతీయ రహదారి విస్తరణలో భూమి కోల్పోయిన రైతులు ఇప్పుడు ట్రిబుల్ ఆర్ రోడ్డు భూసేకరణలో భాగంగా పూర్తిగా తమ భూమి కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్లాన్‌ను మార్చాలని రైతులు ధర్నా చేపడితే అరెస్టు చేసి కేసులు నమోదు చేయడం కేసీఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,నాయకులు కోటగిరి చందు, అచ్చని బిక్షపతి ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వడాయిగూడెంలో ర్యాలీ



నవతెలంగాణ - భువనగిరిరూరల్

భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో గురువారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ బొడ్రాయి సెంటర్ నుండి వ్యాయామశాల మీదుగా గ్రంథాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నర్సరీ , పల్లె ప్రకృతి వనంలను పరిశీలించారు. అంతకు ముందు పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడే ఏర్పాటు చేసిన గ్రామసభను నిర్వహించి గ్రామంలో ఐదు సంవత్సరాల నుండి జరిగిన అభివృద్ధి పనులను పంచాయతీ కార్యదర్శి ఆమని పాలకవర్గ సభ్యులకు , గ్రామస్తులకు వివరిస్తూ పలు తీర్మానాలు చేసుకోవడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యాలయ సిబ్బందికి నూతన బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోపాటు ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్ , వార్డు సభ్యులు చుక్కల కమలమ్మ , పబ్బాల రమేష్ , కోట పోచయ్య, కో ఆప్షన్ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , కోట స్వామి దాస్, ఎశబోయిన లక్ష్మి , నీటి పారుదల ఏఈ భరత్ కుమార్ , ఫీల్డ్ అసిస్టెంట్ బబ్బూరి శంకర్ గౌడ్, బీఆర్ఎస్ మండల కమిటీ ఉపాధ్యాయుడు చుక్కల శంకర్ యాదవ్, ఆ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్, బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నీల భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



అంజన్‌కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజర్ కూతాటి అంజన్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం ప్రభుత్వ విప్ , శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. శాలువాతో సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి ,ఆలేరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి ,మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ , కౌన్సిలర్ బేతి రాములు ,పట్టణ ప్రధాన కార్యదర్శులు పాశికంటి శ్రీనివాస్, సరాబు సంతోష్ , ఉపాధ్యక్షుడు బీజని బాలరాజు పాల్గొన్నారు.

బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



టీపీసీసీ రాష్ట్ర చైర్మన్ బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా నల్లగొండజిల్లాలో పాదయాత్ర వద్ద కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూల బొకే అందజేశారు. శాలువాతో సన్మానించారు.

ఎన్టీఆర్ తర్వాత అభివృద్ధి చేసింది కేసీఆరే

- దేశంలో నీళ్లు లెవ్..తెలంగాణలో కేసీఆర్ తోనే పుష్కలంగా నీళ్లు
- గుండాల మండలాన్ని దత్తత తీసుకుంటా
- రూ.14.74 కోట్లతో సుద్దాల బ్రిడ్జి ప్రారంభం

నవతెలంగాణ-గుండాల



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కొంత అభివృద్ధి జరిగిందని, ఆ తర్వాత ఇప్పుడు సీఎంకేసీఆర్ పాలనలోనే తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎందరో సీఎంలను, మంత్రులనుచూశానని, తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత అభివృద్ధి ఎలా ఎందో ప్రజలు గమనించాలని, ఇప్పుడు కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి అంతా సీఎం కేసీఆర్ కృషితోనే సాధ్యమైందని కొనియాడారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం గుండాల మండల కేంద్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్లు కాంగ్రెస్ నాశనం చేసిందని, ఇప్పుడు బీజేపీ నాశనం చేస్తోందని, ఆ రెండు పార్టీలతో దేశానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ముందు చూపుతోనే నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. నేడు ఏపీలోనే కరెంట్ లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇవ్వడాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.లక్ష ఇచ్చే కల్యాణలక్ష్మీ లేదని, రూ.3 వేలు, 2 వేలు పింఛన్లు లేవని, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలేవీ లేవన్నారు. గుండాల మండలం కరువు ప్రాంతమని, దేవాదుల ద్వారా ముందు గుండాల మండలానికి నీళ్లు వదిలిన తర్వాతే నా నియోజకవర్గానికి నీళ్లు తీసుకెళు తున్నానని, మా చెల్లె సునీత పై ఉన్న ప్రేమతోనే గుండాల కు ముందుగా నీళ్లు ఇస్తున్నామన్నారు. నా నియోజకవర్గం పక్క మండలమైన గుండాల మండలాన్ని తాను దత్తత తీసుకుంటానని మంత్రి ప్రకటించారు. మా చెల్లె సునీత గుండాల మండలానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, మా చెల్లెలు సునీతను మీరంతా కాపాడుకోవాలని కోరారు. గుండాల మండలానికి ఏడాదికి వివిధ పథకాల కింద ప్రజలకు రూ.10 కోట్లకు పైగా ఇస్తున్నామని తెలిపారు. నూనెగూడెం వద్ద బ్రిడ్జి, మరిపడిగ గంగాపురం బీటీ రోడ్డు, మరిపడిగలో బ్రిడ్జి, తుర్కలశాపురం, బండకొత్తపల్లి వద్ద బిక్కేరు వాగులో బ్రిడ్జి, మోదుగుబాచిగూడెం బీటీ రోడ్డు, గ్రామపంచాయతీలకు కొత్త భవనాల కోసం ఎమ్మెల్యే సునీత మంత్రిని కోరగా వాటిపై ఎలాంటి హామీ ఇవ్వకుండానే మండలాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించి ముగించారు.

గోదావరి జలాలు ముందుగా వచ్చింది గుండాలకే...

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

గోదావరి జలాలు ముందుగా గుండాల మండలానికే వచ్చాయని, కరువుతో అల్లాడిన గుండాలకు గోదావరిజలాలు తీసుకవచ్చి చెరువులు నింపడంతో భూగర్భ జలాలు పెరిగాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యేగొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. కరువుతో అల్లాడుతున్న గుండాల మండల పరిస్థితి తెలిసినమంత్రి దయాకర్ అన్నతో కొట్లాడి ఈ ప్రాంతానికి ముందుగానే గోదావరి జలాలు తేవడంతో సాగు,తాగునీటి కొరత తీరిందన్నారు. గుండాల మండలాన్ని జనగాం జిల్లాలో కలపడంతో మండల ప్రజలకు

తనను దూరం చేస్తే దయాకరన్న దృష్టికి తీసుకెళ్లడంతో ధైర్యం చెప్పారని, తిరిగి యాదాద్రి జిల్లాలోకలవడానికి దయాకరన్న కృషి ఎంతో ఉందని, గుండాలను యాదాద్రిలో కలవడం పట్ల కృతజ్ఞతలుతెలిపారు. తొలుత బోనాలు, బతుకమ్మలు డప్పుచప్పుళ్లతో తెలంగాణ తల్లి విగ్రహం నుంచి వాసవి గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. బిక్కేరు వాగుపై సుద్దాల-పల్లెపహాడ్ గ్రామాల మధ్య రూ.14.74 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి, చెక్ డ్యాంను మంత్రి దయాకర్ రావు ప్రారంభించారు. మహిళా సంఘాల రుణాలపై వడ్డీ రాయితీ రూ.1.33 కోట్ల చెక్కు, ఆలేరు నియోజకవర్గ స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్త్రీనిధి నుంచి రూ.5.70 కోట్ల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సభలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డీఆర్డీవో నాగిరెడ్డి, ఎంపీపీతాంద్ర అమరావతి, జడ్పీటీసీ కోలుకొండ లక్ష్మీ, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి.ఖలీల్, వైస్ ఎంపీపీమహేశ్వరం మహేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ ఎంపీపీ మూగల శ్రీనివాస్, సర్పంచ్ చిందం వరలక్ష్మీ, ఎంపీటీసీకుంచాల సుశీల, ఎంపీడీవో జి.శ్రీనివాసులు, తహసీల్దార్ జి.జ్యోతి, మాజీ జడ్పీటీసీలు గడ్డమీది పాండరి, మందడి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అన్నీ మంచిరోజులే



- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలుగా శోభ రాణి నియామకం

నవతెలంగాణ -రామన్నపేట

కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజులన్నీ మంచి రోజులేనని, రాష్ట్ర, దేశ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరాభిమానాలు పెరిగాయని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన గాదె శోభారాణి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో రామన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ చెక్కుచెదరలేదని నిక్కారసైన నాయకులు, కార్యకర్తలు అక్కడ ఉన్నారని ఆయన అన్నారు. గాదే శోభారాణమాట్లాడుతూ మండలంలోని మహిళలను కలుసుకొని కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లా రెడ్డి, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి పున్న రమేష్, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మేడి రవి చంద్ర, నాయకులు నల్లా వెంకట్ రెడ్డి, దొమ్మాటి లింగా రెడ్డి, గాదె కృష్ణ, ఐటీపాముల పెద్దులు, పున్న వెంకటేష్, తాటిపాముల సాయి, అవనగంటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



మీకోసం పరితపించే నాయకుడి కోసం పని చేయండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట

యువత కోసం, కార్యకర్తల కోసం పరితపించి పనిచేసే నాయకుడు కోసం పనిచేయాలని, అఖండ విజయాన్ని వరించేలా ముందుకు సాగాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని సూరారం, బి. తుర్కపల్లి గ్రామాల్లో పల్లె ప్రగతి ఉత్సవాల్లో భాగంగాసూరారం లో రూ.10 లక్షల సిసి రోడ్డు, రూ 18.50 లక్షలతో సూరారం - జగ్గన్నబావి చౌరస్తా రోడ్ మరమ్మత్తు పనులకు, బి. తుర్కపల్లి లో రూ. 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి, రూ.10 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 18 లక్షలతో బి. తుర్కపల్లి - మూసీ రోడ్ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరంగ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం చేసి, బహుమతులు ప్రధానం చేసి, పలువురికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ పల్లెలు ప్రగతి పల్లెలుగా దేశంలో రికార్డు సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ జ్యోతి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు పోలేబోయిన అండాలు, చెరుకు సోమయ్య, బొక్క కృష్ణవేణి, ఉపసర్పంచులు సుధాకర్ రెడ్డి, నగేష్, ఎంపీటీసీలు దోమల సతీష్, ఎండి అమీర్, నాయకులు పున్న జగన్మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకల మల్లేష్, నాయకులు చిట్టిమల్ల అంజయ్య, పోతరాజు సాయి, బందెల రవి, దోమల గణేష్, జింకల నాగరాజు, బందెల నరేష్, తోటకూరి మత్స్యగిరి, సంక బుడ్డి మల్లేశం, జోగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుండె నిబ్బరం చేసుకోవాలి



- మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ- రామన్నపేట

మనోధైర్యాన్ని నింపుకొని గుండె నిబ్బరంతో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలో పట్టణ కేంద్రనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూపతి నరసింహ కుమారుడు భూపతి నరేష్ వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గోదాసు భాస్కర్ తల్లి గోదాసు జయమ్మ కు ఇటీవల గుండె శాస్త్ర చికిత్స జరగడంతో ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ధైర్యానిచ్చారు. పట్టణంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న మోటే రాజు మూడు సంవత్సరాల కుమారుడు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో రాజును, కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చి, మనోధైర్యాన్ని కలిగించారు. గుండె నిబ్బరంతో ముందుకు సాగాలన్నారు. ఆయన వెంట పట్టణ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఎంపిటిసి రెహాన్, మండల నాయకులు అక్రమ్, కునూరు కృష్ణ గౌడ్, గొలుసుల ప్రసాద్, సుక్క శ్రవణ్, కోట సుధాకర్, గోదాసు భాస్కర్, వైద్యం సాయి, సాల్వేరు ప్రవీణ్, కేశవదాసు ఉదయ్, అజార్, పల్లపు రవి తదితరులున్నారు.



తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాక అభివృద్ధి

- పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్

బీబీనగర్ :తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాలో గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాక అభివృద్ధి చెందాయని రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ పి. రాజారావు అన్నారు, రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని మీది తండ గ్రామపంచాయతీ లో ప్రకృతి దినోత్సవాన్ని నిర్వహించినారు, ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక సర్పంచ్ జయమ్మ వెంకటేష్ లను అడిగి తెలుసుకున్నారు, అలాగే గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డ్, వైకుంఠధామం, లను సందర్శించారు, తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, ఏపీడి శ్యామల, ఎంపీడీవో శ్రీవాణి, స్థానిక ఎంపిటిసి భీమ్లా నాయక్, ఏపీవో కళావతి పాల్గొన్నారు.

దర్గా నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ- వలిగొండరూరల్

అక్కంపల్లి గ్రామంలో పునర్ నిర్మించనున్న మదర్ సాబ్ దర్గాకు డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేసిన 30 వేల విరాళాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు దేశి రెడ్డి వీరారెడ్డి గుడి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుంగమట్ల మత్యగిరి, యూత్ అధ్యక్షులు నిమ్మల కృష్ణ, బుంగపట్ల రాము, దేశి రెడ్డి కమలాకర్ రెడ్డి, మందడి ఎల్లారెడ్డి, కేశ బోయిన నరసింహ, కందుల నర్సిరెడ్డి, కనక బోయిన నరసింహ, దేశి రెడ్డి సంతోష్ రెడ్డి, నారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కోలాట కళాకారులకు సర్పంచ్ సహాయం

ఆలేరు రూరల్:

మండలంలోని టంగుటూరు గ్రామ కనకదుర్గ బోనాల కోలాటం కళాకారులకు గ్రామ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి రూ. 10వేలు కోలాట కళాకారులకు తన వంతు సహాయంగా గురువారం అందజేశారు ఈ కార్యక్రమంలో కోలాట కళాకారులు బండి సబితా, మల్గ సువర్ణ ,జన్నే కొమరమ్మ కోలాట కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

బొడ్రాయి వేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామంలో గురువారం నిర్వహించిన నూతన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై బొడ్రాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కే.లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.రాంబాబు నాయక్, శంకర్ నాయక్, మధు నాయక్, మచ్చ శాఖ చైర్మన్ బాలు నాయక్, జెట్టమోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది.

భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవం సందర్భంగా గురువారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఉన్న మల్లును కలిసి శాలువా కప్పి పూలబుకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ నర్సు, వంటెపాక సతీష్, పందిరి సతీష్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

బీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన దేగటి నారాయణ ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆ కుటుంబానికి ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధరరావు ఆర్థిక సాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన పుట్ట జానకీరాముని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట స్థానికులు బెజవాడ లక్ష్మీనారాయణ, మంగినపల్లి వెంకటయ్య, కొమ్ము తిరుమలేష్, పోతుల వెంకన్న, మంగినపల్లి సాయి, కోటగిరి రాధాకృష్ణ, పుట్ట రాజు, కోటగిరి నాగరాజు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-నకిరేకల్

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య టీపీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ అన్నారు. నకిరేకల్ మండల కేంద్రంలోని తాటికల్ రోడ్డు పై ఓవర్ దగ్గర ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన నకమాద రాజు, భీమనబోయిన విజయ్ మృతదేహాలకు పూలమాలలు వేసి గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబసభ్యులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట ముక్కామల శ్రీను, మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సీఎల్పీ లీడర్, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఉన్న వారిని గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య కలిసి శాలువా, పూలబొకేతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య, నల్లగొండ జెడ్పీటీసీ లక్ష్మయ్య, నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, పిసిసిఎస్ చైర్మెన్ బోళ్ళ వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షులు జరిపోతుల భరత్, పల్లె నరేందర్‌రెడ్డి, సూర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మోసాలపై అవగాహన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గురువారం తూనికల కొలతల శాఖ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఏఎస్ వి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో తిప్పర్తి, ఏ దుప్పలపల్లి గ్రామపంచాయతీలలో తూకాలలో జరిగే మోసాలపై అవగాహన కలిగించారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ తుకపు యంత్రాలు , పెట్రోల్ బంకులు బంగారం వ్యాపారులు చేస్తున్న మోసాలను ఎలా గుర్తించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో తూనికల కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ ఎస్. రాజేశ్వర్, జిల్లా లీగల్ తూనికల కొలతల శాఖ అధికారి పి. రామకృష్ణ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్లు కే. వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ పి. సైదులు, బి. శివకుమార్, తిప్పర్తి సర్పంచి రొట్టెల రమేష్, మండల అభివృద్ధి అధికారి మహేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రయివేట్ విద్య సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలి బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు అరికట్టాలని అధికారులను కోరారు. ప్రయివేటు పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు నున్సవత్ అభిషేక్, అరుణ్, మధు, ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టుపై నుండి పడి వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామ పంచాయతీకి పల్లె ప్రకృతి వనాలకు అలంకరణకై కొబ్బరి చెట్టు నుండి కొబ్బరి మట్టలను తేవడానికి చెట్టు పైకి ఎక్కి అక్కడి నుండి జారిపడి గ్రామపంచాయతీ మల్టీ వర్కర్స్ గోస్కొండ రామచంద్రం తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని పలివెల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ గజ్జల బాలరాజు 108 వాహనానికి ఫోన్ ద్వారా ఫోన్ చేసి నల్లగొండలోని అపర్ణ హాస్పిటల్లో చేర్పించారు బాధితుడికి కుడికాలు విరిగింది. ఆదేవిధంగా కడుపులో గాయాలయ్యాయి ఈ విషయాన్ని స్థానిక ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లినట్టు బాలరాజు గౌడ్ తెలిపారు.

ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నాంపల్లి మండలంలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించారు. నాంపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ కుంభం విజయ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు శాలువాలతో సన్మానం చేసి ఉత్తమ సేవ పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీల వద్ద సర్పంచ్లు జాతీయ జెండాలను ఎగురవేసి పంచాయతీ కార్మికులకు సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, త్రివేణి సంగం సోషల్ వర్క్స్ సంఘం చైర్మెన్ ఈద శేఖర్, నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలంక గురుపాదం, నాంపల్లి మాజీ ఉప సర్పంచ్ ఎదుల్ల రాములు, గాదెపాక రమేష్, వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మర్రిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్లు జెండా ఆవిష్కరణ చేసారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శులు,వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, మండల పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం త్రిపురారం మండలంలోని చెన్నైపాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనంలో జాతీయ జెండాను ఎగురవేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. సర్పంచ్ నామ రాజు మాట్లాడారు. అనంతరం పల్లె ప్రగతిలో పెరుగుతున్న చెట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్న, శంకర్‌నాయక్, గ్రామకార్యదర్శి జాఫర్, ఉపాధ్యాయులు సైదయ్య, అంజమ్మ, సైదులు, మక్ల నాయక్, నర్సింహా స్వామి, మాలోత్ దశరథ్ నాయక్, శ్రీదేవి, శ్రీనివాస్, దుర్గ మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పల్లె ప్రగతి లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఉత్తమ కార్మికులుగా గుర్తింపు పొందినటువంటి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ప్రశంస పత్రాలను అందించి శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధం సురేష్ వార్డు సభ్యులు కొడిదల వెంకటయ్య, భామండ్ల దుర్గయ్య బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడిగె శంకర్, జనార్ధన్, వ్యవసాయ అధికారి వెంకన్న ,ఈవో వీరబాబు ,నారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రవీణ్ ,లక్ష్మణ్, అంగడివాని సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చండూర్

చండూర్ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోటి అంజయ్యయాదవ్ గురువారం మృతి చెందారు. వారి కుటుంబానికి మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచుకొండ సంజయ్, కలెట్లమారయ్య, అంజయ్య, వెంకటేశం, పన్నాల శ్యామ్, పాల్గొన్నారు.

గిరిజన చైతన్య యాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

నేడు తిరుమలగిరి సాగర్ మండలానికి చేరుకుంటున్న గిరిజన చైతన్య పాద యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు క్రిష్ణ నాయక్ అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి ఈనెల 14వ తేదీ నుండి 30 వరకు తలపెట్టిన గిరిజన చైతన్య పాద యాత్ర పెద్దవూర మండలం నుండి నేడు తిరుమలగిరి సాగర్ మండలంలోని గాత్ తండకు చేరుకుంటున్న సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామ కమిటి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్‌రెడ్డి, కలసాని శేఖర్, అనుముల అంజి, సాయి, శివ, నాగు, పాండు, రాజు, శ్రీదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలు ఆపాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలో కుమ్మరి కుంట నుండి అక్రమంగా చేపడుతున్న మట్టి తవ్వకాలను ఆపాలని గురువారం తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం నాయకులు తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. తమ తాతల తండ్రుల నుండి జీవనోపాధిగా ఉన్న కుమ్మరి కుంట నుండి కొంతమంది ఆధిపత్యం ఉన్న నాయకులు ట్రాక్టర్లతో మట్టి తవ్వకాలు చేపడుతూ తమ కులవృత్తికి ఆటంకం కల్పిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, వెంకటయ్య, ఎస్.జంగయ్య ఎస్. రవి, ఎస్.ఎల్లయ్య నీలకంఠం రాములు, తదితరులు పాల్గొన్నారు.

2021 ఆదాయ సర్టిఫికెట్లు చెల్లుబాటు

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

బీసీ కులాల వారికి 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకం కొరకు దరఖాస్తు చేసుకునే వారు సమర్పించాల్సిన ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఏప్రిల్ ఒకటి 2021 నుండి ఇచ్చినవి కూడా చెల్లుబాటు అవుతాయని వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని స్థానిక తహసీల్దార్ పులి సైదులు గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు దరఖాస్తుదారులు ఎలాంటి ఇబ్బందుల కు గురి కాకుండా 2021 నుండి జారీ చేయబడిన ధ్రువీకరణ పత్రాలతో ఈ యొక్క పథకానికి దరఖాస్తులు చేసుకోవచ్చుని పేర్కొన్నారు. ఇప్పుడు నూతనంగా కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని ఇబ్బందులు పడకూడదని ఆయన సూచించారు.

నిరుపేదలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్

నవతెలంగాణ-నిడమనూరు

నిరుపేదలకు బూసిరెడ్డి ఫౌండేషన్ అండగా ఉంటుందని ఆ ఫౌండేషన్ చైర్మెన్ బూసిరెడ్డి పాండు రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నిడమనూరు ముకుందాపురం తుమ్మడం బొక్కమంతల పాడు ఇండ్ల కోటయ్య గూడెం గ్రామాల్లో సుమారు 30 నిరుపేద కుటుంబాలకు సుమారు 2 లక్షల రూపాయలతో బియ్యం వంట సామగ్రి కర్పులకు రూ.5 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కష్టకాలంలో ఉన్న నిరుపేదలకు తమ వంతుగా తోడ్పాటును అందించాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు పిల్లి రమేష్, అంకతి నర్సద, వెంకట రమణ, ఎంపిటిసి మంజుల శ్రీనివాస్, దిలీప్‌రెడ్డి, ఈర్ల రామకృష్ణ, వినయ్‌రెడ్డి, జగదీష్, అశోక్, లింగయ్య తదితులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-చందంపేట

చందంపేట మండలం, పాత తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన 70 మంది వివిధ పార్టీల నుండి గురువారం పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ అధికార ప్రతినిధి సిరాజ్ ఖాన్, మాధవరెడ్డి, స్థానిక ఎంపీపీ పార్వతి చందునాయక్, జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కో ఆప్షన్ సభ్యులు సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

ప్లే స్కూల్ ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలో పిల్లల కోసం ప్లే స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు గురువారం పట్టణంలోని జేబీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ప్లే స్కూల్ ను వారు ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఇలాంటి ప్లే స్కూల్ ఏర్పాటు చేయడం వలన చిన్నపిల్లలు పాఠశాలలో ఆటపాటలతో పాటు అక్షరాలను నేర్చుకునేందుకు మరియు పిల్లల జ్ఞాపకశక్తిని పెంపొందించేందుకోసం ఇలాంటి స్కూల్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, బటర్‌ఫ్లై షీల్డ్ ఫౌండేషన్ కె శరత్ చంద్ర, రిటైర్డ్ ఎంఈఓ ఏ కుల సామేలు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వి వేమన్ రెడ్డి, మంగ్యా నాయక్, పాఠశాల నిర్వాహకులు ఏ కుల సురేష్ ,వాస్కుల బక్కలయ్య ,ఎండి ఖదీర్ ,సేవ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చండూరు : చండూరు మున్సిపల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త దోటి అంజయ్యయాదవ్ గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గం ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా ఉంటానని భరోసానిస్తూ తక్షణం సహాయం కింద రూ రూ.25 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్, కల్లెట్ల మారయ్య సాగర్, వంగూరు యాదయ్య యాదవ్, మల్లూర్ కార్ దేవ, అశోక్ యాదవ్, బొమ్మరబోయిన వెంకటేశం(డీలర్), సురేష్, సురేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ప్లాట్లు మంజూరు

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లు, దుకాణాలు కోల్పోయిన లబ్ధిదారులకు గురువారం యాదగిరిగుట్ట మండల పరిషత్తు కార్యాలయంలో లక్కీ డ్రా ద్వారా ప్లాట్లను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్లాట్లను పంపిణీ చేశారు. సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట రోడ్డు వెడల్పులో ఇండ్లు, ప్లాట్లు, దుకాణాలు కోల్పోయిన వారందరికీ న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శోభన్ బాబు, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత సీనియర్ సిటిజన్స్ సమాఖ్య కార్యవర్గ సభ్యులు రావెళ్ల సీతరామయ్య అన్నారు. గురువారం ప్రపంచ వయో వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల సమస్యలపై ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇటీవల కాలంలో వయో వృద్ధులపై వేధింపులు, దాడులు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు వయోవృద్ధుల సమస్యలపై స్పందించి నిరాదరణకు గురి చేస్తున్న కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వయోవృద్ధులకు ఆశ్రయం కల్పించాలన్నారు. వైద్యశాలల్లో వయోవృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. వయోవృద్ధులను హింసించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు.రాంబాబు, అధ్యక్షులు గడ్డం నర్సయ్య, ఓరుగంటి సత్యనారాయణ, విద్యాసాగర్‌రావు, పుట్ట జగన్, యర్రంశెట్టి లక్ష్మీ నరసయ్య, జార్జి, నర్సిరెడ్డి, చిగురుపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ

నవతెలంగాణ -రామన్నపేట

కేంద్ర సాంస్కృతిక పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం మండల కేంద్రంలో కేకే కట్ చేసి, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బీజేపీ ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు నకిరేకంటి సుదర్శన్, బూత్ అధ్యక్షులు గట్కా శ్రీను, మండల కోశాధికారి బట్టే రమేష్, మండల ఉపాధ్యక్షులు మంద యాదగిరి, మండల కార్యదర్శి పెండం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పల్లె ప్రగతి దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలలో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గులు, తోరణాలతో అలంకరించారు. గ్రామ ప్రజలంతా కలిసి ర్యాలీగా వెళ్లి నర్సరీ, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్ లను పరిశీలించి, అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభను నిర్వహించి ప్రగతి నివేదికలను చదివారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులను శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్స్, కో ఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, వి బి కే లు, మహిళా సంఘ ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పల్లెప్రగతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు ..అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గడ్డం గిరిబాబు,,ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర, రమేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మునిపంపుల విద్యార్థికి లా సెట్‌లో 4వ ర్యాంకు

-అభినందనలు తెలిపిన సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య

నవతెలంగాణ- రామన్నపేట



మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన గోకారం కృష్ణయ్య కుమారుడు గోకారం మహేష్ అనే విద్యార్థి ఇటీవల లాసెట్ పరీక్ష రాశారు. గురువారం విడుదలైన లాసెట్టు ఫలితాలలో మహేష్ రాష్ట్రవ్యాప్తంగా నాలుగో ర్యాంకు సాధించారు. మహేష్ రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అభ్యసించారు. రాష్ట్రవ్యాప్తంగా నాల్గవ ర్యాంకు సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

సాయి చందన్‌కు ఎంబీబీఎస్ సీటు

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన గణపురం సాయి చందన్‌కు తొలి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు సాధించాడు. బుధవారం వెలువడిన నీట్ పరీక్షా ఫలితాల్లో 720కి గాను 520 మార్కులు సాధించాడు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య తొలి ప్రయత్నం లోనే సాయి చందన్ కు ఎంబిబిఎస్ సీటు రావడం పై హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్దాల ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొల్లూరు, తూర్పు గూడెం, శారాజపేట,మందనపల్లి, టంగుటూరు, పటేల్ గూడ, శ్రీనివాసపురం, కొలనుపాక, రాఘవపురం ,గోలనుకొండ గ్రామాలలో పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచులు కోటగిరి జయమ్మ ,వంగాల శ్రీశైలం, బండ పద్మ పర్వతాలు, కోటగిరి పాండరి, సమరసింహారెడ్డి ,పులగం పద్మ యాదిరెడ్డి, వడ్ల నవ్య శోభన్ బాబు, ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,బక్క రాంప్రసాద్, బైరపాక లక్ష్మి గురువారం నిర్వహించి జాతీయ జెండా పథకావిష్కరణ చేశారు. గ్రామ ప్రజలతో ర్యాలీగా పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ నర్సరీ శ్మశాన వాటిక క్రీడా ప్రాంగణం వైకుంఠధామాలు వివిధ అభివృద్ధి పనులు గ్రామ ప్రజలతో సందర్శించి అనంతరం గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ సిబ్బందికి శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాలు బట్టలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ,ఎంపీ ఓ సలీం ,గ్రామ కార్యదర్శులు మల్లేష్, మహేందర్, రామకృష్ణ ,ఇందిరా ,స్వప్న, శ్రీలత, మీనా ,సంపత్ రెడ్డి ,తిరుమల చారి ,రాహుల్ రెడ్డి ఉప సర్పంచ్ లు కంతి మహేందర్, తండా మైసయ్య ,జంపాల సత్యనారాయణ ,మామిడాల అనిత అంజయ్య ,పారిదే పద్మ ,బంద్రు లక్ష్మి, నీల రామన్న ,మహేందర్ గ్రామ కోఆప్షన్ మెంబర్లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్



నాగారం

నాగారం: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయ గ్రామాలలో వీధులను శుభ్రపరిచారు. అనంతరం గ్రామ సర్పంచుల చేతుల మీదగా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మనివెంకన్న, వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల, గ్రామ సర్పంచులు యానాలా నరసింహారెడ్డి, బోయిని శోభా లింగమల్లు, కుంభం కరుణాకర్, మల్యాల ఈశ్వరమ్మ, పసుపులేటి ప్రేమలేత, వెంకట్‌రెడ్డి , వేల్పుల సాలయ్య, బిల్లా పుష్ప, మాల సత్తిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అరుణ్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవం పురస్కరించుకుని ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూర్ గ్రామ పంచాయతీలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పూలతో అలంకరించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పతాక ఆవిష్కరణ చేసి, గ్రామసభ నిర్వహించారు. గడిచిన దశాబ్ది కాలములో జరిగిన అభివృద్ధిని,నాడు నేడు గురించి పోల్చుతూ ప్రజలకు వివరించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు ,కిట్స్ అందచేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, ఎంపీటీసీ మంజుల శ్రీనివాస్, ఉప అవిరే పద్మ అప్పయ్య పాలకవర్గ సభ్యులు, ఎంపిడిఓ మల్సూర్, ఎంపీఓ సంజీవ ,పంచాయతీ కార్యదర్శి ఉమ, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు,అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిధిలోని నశింపేట గ్రామ సర్పంచ్ ములకలపల్లి రవిమాదిగ సారథ్యంలో గ్రామంలో భారీగా ర్యాలీగా ఊరంతా తిరిగి గ్రామంలోని చేసిన అభివృద్ధిని కరపత్రం పంపిణీచేశారు. జాతీయ జెండాను ఆవిష్కరించి గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏపీవో ఈశ్వర్, గ్రామ కార్యదర్శి చాంద్ సుల్తానా, వార్డ్ నెంబర్లు, మూల వెంకటగిరి గౌడ్, చార గుండ్ల సునీత, మహిళా సంఘం అధ్యక్షురాలు వత్సవాయి లలిత, అంగన్వాడి కార్యకర్త ములకలపల్లి సైదమ్మ, ఆశ వర్కర్ కందుల మనమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు,వెంకటయ్య, రఘుపతి, బొడ్డు జయమ్మ, గడ్డం రమ్య నందిని పాల్గొన్నారు.



మహిళ స్వయం సహాయక సంఘాల పనితీరుపై అధ్యయనం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మహిళ స్వయం సహాయక సంఘాల పనితీరుపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎన్ ఆర్ఎల్ఎం అధికారుల బృందం ఎన్ఐఆర్డి సహకారంతో గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో పర్యటించారు. ఎస్‌హెచ్‌జి సభ్యుల పొదుపు బ్యాంకుల నుంచి పొందిన రుణాలు వాటి సద్వినియోగం తిరిగి రుణాలు చెల్లింపులు నిర్వహించిన వ్యాపారాల ద్వారా సాధించిన ఆర్థిక ప్రగతి తదితర అంశాలపై అధ్యాయం చేశారు. బృంద పర్యటనల్లో పరిశీలించిన అంశాలు ఎస్ హెచ్ జి పనితీరు సమాచారాన్ని తమ రాష్ట్ర ప్రభుత్వాలు నివేదిస్తామని ఉత్తరప్రదేశ్ ఎన్ ఆర్ ఎల్ ఎం మిషన్ మేనేజర్ అభిషేక్ గోస్వామి ఎగ్జిక్యూటివ్ షేప సింగ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐకెపి డిపిఎం శ్రీనివాస్ ఆలేరు యాదగిరిగుట్ట ఏ పి ఎం లు మీనా, సుధాకర్ ,ఎస్ హెచ్ జిల సభ్యులు నీల సుమ, కవిత, మాధవి ,ప్రసన్న, అరుణ ,విజయ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో వృద్ధాప్యంతో మృతి చెందిన దొమ్మాటి నారాయణ(90), చెన్నోజు అంజమ్మ(70) భౌతిక కాయంపై పూలమాలలు వేసి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి నివాళు లర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల చొప్పున నగదును అందజేశారు. చెన్నోజు అంజమ్మ కుటుంబానికి బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి క్వింటా బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పినికేసీ గోపాల్ రెడ్డి, కర్రె రమేష్, పిట్ట మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్లాస్టింగ్ వల్ల భారీ నష్టం

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలోని రామలింగంపల్లి, పెద్ద పర్వతాపురం,బొమ్మలరామారం,తిరుమలగిరి,నాగినేనిపల్లి,మర్యాల, గ్రామాల్లో స్టోన్ క్రషర్ల బ్లాస్టింగ్ ధాటికి పర్రెలు పట్టిన ఇండ్లను,పూడుకపోయిన బోరుబావులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కలెక్టర్ ఫిర్యాదు చేయనున్నట్లు ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య తెలిపారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బ్లాస్టింగ్ వల్ల భారీ నష్టం జరిగిందని మైనింగ్, పోలీస్, పొల్యూషన్ అధికారులకు ఫిర్యాదు చేసి ఐదు నెలలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి పని తీరుకు నిదర్శనమన్నారు. దుమ్ము వాసనకు ఊపిరి పీల్చుకునే పరిస్థితి లేదని, గ్రామాల్లో లక్షల రూపాయలు అప్పు చేసి కట్టుకున్న ఇండ్లు పనికి రాకుండా పోయాయని తెలిపారు. వెంటనే విచారణ చేపట్టి బ్లాస్టింగ్‌ను ఆపించాలని డిమాండ్‌చ ఏశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టిపల్లి సుదర్శన్,పరీద ప్రదీప్ కుమార్, మైలారం సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తా

-ఇంపాక్ట్ ట్రైనర్ వట్టిపల్లి శివకుమార్

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ కోర్ టీమ్ మెంబర్ డాక్టర్ ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోనిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మండలంలోని నందనం గ్రామానికి చెందిన వట్టిపల్లి శివకుమార్ ప్రథమ స్థానం సాధించారు.ఈ కార్యక్రమం 34 రోజులపాటు జరిగిందని అలాగే రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా మంచి స్పందన లభించింది అని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు తెలిపారు. తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనపరిచేటట్లు అవగాహన కల్పిస్తామన్నారు. టీం మెంబర్స్ డాక్టర్ ఆదినారాయణ రెడ్డి, సుధీర్ చేతుల మీదుగా వట్టిపల్లి శివకుమార్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇంచార్జ్ లు రాజేశ్వరి ,రాములు, కోఆర్డినేటర్స్ కిషోర్ రెడ్డి, భాస్కరరావు ,మెంటర్స్ నాగలక్ష్మి, చక్రవర్తి ,తులసి, సంతోష్, రవికుమార్ ,జంగయ్య ఎల్ ఎస్ రెడ్డి, పవన్ పాల్గొన్నారు.